
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
5★★★
శుక్రవారం 27 జూన్ 2025



ఆశావహుల్లో సందిగ్ధం

- ముందుగా నిర్వహించేది ఏదో..!
- పంచాయతీనా.. పరిషత్ ఎన్నికలా?
- హైకోర్టు ఆదేశాలతో స్థానిక పోరుపై క్లారిటీ
- జిల్లాలో గ్రామీణ ఓటర్లు 3,46,259 మంది



జిల్లాలో పురుషులు, మహిళల ఓట్లు..

మండలం	పురుషులు	మహిళలు	మొత్తం
బోయినపల్లి	14,681	15,595	30,276
చందుర్తి	13,220	14,394	27,614
ఇల్లంతకుంట	19,391	20,512	39,903
గంభీరావుపేట	17,543	18,639	36,183
కోనరావుపేట	16,795	17,666	34,461
ముస్తాబాద్	18,529	19,613	38,142
రుద్రంగి	6,234	7,006	13,243
తంగళ్లపల్లి	18,372	19,432	37,804
వీర్నపల్లి	5,713	5,836	11,549
వేములవాడ	8,877	9,296	18,189
వేములవాడరూరల్	8,914	9,699	18,613
ఎల్లారెడ్డిపేట	19,417	20,865	40,282
మొత్తం	1,67,686	1,78,553	3,46,259(జెండర్ 20)

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

హైకోర్టు ఆదేశాలతో ఎన్నికల పండుగపై క్లారిటీ వచ్చింది. మరో మూడునెలల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసే విధంగా హైకోర్టు తీర్పునివ్వడంతో రాజన్నసిరిసిల్ల జిల్లాలో స్థానికఎన్నికలపై ప్రధాన పార్టీల్లో కదలిక మొదలైంది. ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సన్నద్ధమవుతున్నాయి. ఆశావహుల్లో మాత్రం స్థానికఎన్నికల్లో పంచాయతీ, పరిషత్‌లకు సంబంధించి ఏ ఎన్నికలను ముందు నిర్వహిస్తారనే సందిగ్ధం ఏర్పడింది. గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడునెలల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు ఉండడంతో ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళ్లితే పరిషత్ ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. గతంలో ప్రభుత్వం పరిషత్ ఎన్నికలు ముందు నిర్వహించే విధంగా సన్నాహాలు మొదలుపెట్టింది. అధికారులు, సిబ్బందికి ఎన్నికలపై శిక్షణ కూడా ఇచ్చారు. బ్యాలెట్ పేపర్లు, ఓటర్ జాబితాలను సిద్ధం చేశారు. కానీ కులగణన ప్రక్రియతో నిలిచి పోయింది. గ్రామపంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి18 నెలలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ పదవీకాలం ముగిసి సంవత్సరం గడిచిపోయింది. ప్రస్తుతం ప్రభుత్వం ఏ ఎన్నికల వైపు ముందడుగు వేస్తుందనే దానిపై ఆశావహుల్లో ఆసక్తి నెలకొంది.

ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధం

రాజన్న సిరిసిల్లజిల్లాలో గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డుసభ్యులు, జడ్పీటీసీలు ఎంపీటీసీల ఎన్నికల్లో దేనికి ముందు నోటిఫికేషన్ వచ్చినా నిర్వహించడానికి జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉంది. గతంలోనే గ్రామపంచాయతీ ఎన్నిక లకు సంబంధించి ఓటరు జాబితాలు, గుర్తులు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు సైతం సిద్ధం చేశారు. సిబ్బందిని గుర్తించి వివరా లు ఎన్నికల కమిషన్‌కు పంపించారు. దీం తో పాటు ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లాలో 260 సర్పంచులు, 22 68 వార్డు సభ్యులు, 12 జడ్పీటీసీలు, 123 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 3,46,259మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,67,686 మంది, మహిళలు 1,78,553 మంది ఉన్నారు.

జిల్లాలో ప్రధాన పార్టీల దృష్టి..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకునే విధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు దృష్టి పెట్టాయి. జిల్లాలో ప్రధానంగా ఉన్న సిరిసిల్ల, వేములవాడ శాసనసభ... మిగతా 8లో...

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జీ రాధిక జైస్వాల్



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్

సిరిసిల్ల రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకోవాలని సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ కోరారు. సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్‌పర్సన్ నీరజ ఆదేశాల మేరకు గురువారం సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి రాధికజైస్వాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మత్తు పదార్థాలకు అలవాటు అవుతుందని, దీనికి విద్యార్థులు దూరంగా ఉండి చదువుపైనే దృష్టి సారించాలన్నారు. మత్తు పదార్థాలు వాడకం వల ఏర్పడే అనర్థాల గురించి, మత్తు ద్వారా చేస్తున్న తప్పులు చేసినందుకు పడే శిక్షలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకుని సమాజంలో మంచి పేరును తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, అడెపు వేణు, సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రవీణ్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మల్లేష్ యాదవ్, రిజర్వ్ ఎస్ఐ సాయి కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగుల భాగ్యరేఖ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పచ్చగడ్డి పెంపకానికి స్థల పరిశీలన

వేములవాడ రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన కోడెల సంరక్షణలో భాగంగా మేత కోసం పచ్చగడ్డి పెంపకానికి అధికారులు గురువారం స్థలాలను పరిశీలించారు. తిప్పాపురం గోశాలను కలెక్టర్ బుధవారం తనిఖీ చేసి గోవుల మేతకు పచ్చగడ్డి పెంపకం కోసం ప్రభుత్వ స్థలాలను పరిశీలించాలని సూచించారు. ఈ నేపథ్యంలో మర్రిపల్లి, హనుమక్కపల్లి గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి అఫ్జల్‌బేగం, తహసీల్దార్‌లు మహేష్, శ్రీనివాస్‌రావులు పరిశీలించారు.

నియామక పత్రాల అందజేత

వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలో పని చేయడం కోసం నూతనంగా నియమింపబడిన సిబ్బందికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్‌రెడ్డి నియామక పత్రాలను ఆలయ అధికారులతో కలిసి అందజేశారు. నూతనంగా నియమించిన 40మందిలో 38 మందికి గురువారం నిమామకపత్రాలను అందించారు.

యువతి ఆత్మహత్య

వేములవాడ రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ఎదురుగట్ల గ్రామానికి చెందిన చేని వైష్ణవి(24)అనే యువతి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గ్రామస్థుల, పోలీసుల కథనం ప్రకారం.. చేని లింగయ్య-వాణి దంపతులకు ముగ్గురు కుమార్తెలు. వీరి పెద్ద కుమార్తె అయిన వైష్ణవి బీటెక్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాలలో భాగంగా పలు పరీక్షలు రాసింది. ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా ఉండడంతో తీవ్ర మనస్తాపానికి గురైన వైష్ణవి గురువారం ఇంట్లో ఎవరూలేని సమయంలో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడి కుటుంబానికి చెక్కు అందజేత

గంభీరావుపేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండలం నాగంపేటలో విద్యుదాఘాతంతో మృతిచెందిన రైతు బాబు కుటుంబానికి ప్రమాద బీమా కింద రూ.5లక్షల చెక్‌ను గురువారం నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అందజేశారు. దాదాపు ఏడాదిన్నర క్రిందట రైతు బాబు తన పొలం వద్ద వ్యవసాయ పనుల చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు. సెస్ నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును రవీందర్‌రావు మృతుడి కుటుంబానికి అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాపగారి శ్రీనివాస్‌కు కంటి ఆపరేషన్ కాగా, వారి ఇంటికి వెళ్లి రవీందర్‌రావు పరామర్శించారు. ఇటీవల పెద్దమ్మ సమీపాన జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గోరంటాలకు చెందిన సాయికృష్ణను కొండూరు పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు దయాకర్‌రావు, పట్టణ అధ్యక్షుడు వెంకటి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గంద్యాడపు రాజు, నాయకులు లింగమ్‌యాదవ్, వహీద్, శేఖర్‌గౌడ్, నాగరాజు, మల్లేశం తదితరులు ఉన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా - యాంటీ డ్రగ్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, విద్యార్థులు



ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో కలెక్టర్, ఎస్పీ

సిరిసిల్ల క్రైం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే అందరి లక్ష్యమని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. గురువారం యాంటీ డ్రగ్ డే సందర్భంగా మత్తు పదార్థాల వారోత్సవాలలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా నుంచి గాంధీచౌక్ మీదుగా పద్మనాయక కల్యాణ మండపం వరకు ప్లకార్డ్స్‌తో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ మహేశ్ బి. గీతే, విద్యార్థినీ, విద్యార్థులు, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి భారీగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్ దూరంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి యువత భాగస్వామ్యం కావాలన్నారు. ఎస్పీ మహేశ్ బి. గీతే మాట్లాడుతూ విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు, ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా, తరలించినా సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్‌రహిత సమాజంతో రాష్ట్రంలాగే దేశం ఉన్నతంగా ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా మారాలన్నారు. జిల్లాలోని యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, ఇతర పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, పతకాలను కలెక్టర్, ఎస్పీల చేతుల మీదుగా అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు అందరూ కలిసి డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వివిధ పోలీస్ స్టేషన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌లో విద్యార్థులు గీసిన చిత్రలు, తయారుచేసిన పెయింటింగ్‌ను చూసి అభినందించారు.

ఈ సందర్భంగా ఫ్లెక్సీలపై యాంటీ డ్రగ్ సోల్జర్‌గా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు, విద్యార్థులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, అదనపు ఎస్పీ చంద్ర య్య, జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం, సీఐలు కృష్ణ, మొగిలి, శ్రీని వాస్, వీరప్రసాద్, నటేశ్, నాగేశ్వర్‌రావు, ఆర్ఐలు రమేశ్, మధుకర్, యాదగిరి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

‘భోజనం’ నిలిచిపోవడంపై ఎంఈవో ఆగ్రహం

- అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో వంట నిర్వహణ

- ‘ఆంధ్రజ్యోతి’ కథనానికి స్పందన

ఎల్లారెడ్డిపేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మూడు రోజులుగా పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందక ఇబ్బందులు పడుతుండడంతో ఎంఈవో కృష్ణహరి ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిలిచి పోవడంతో ఈనెల 26న 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'మూడు రోజులుగా మధ్యాహ్న భోజనం బంద్' కథనానికి ఎంఈవో కృష్ణహరి గురువారం స్పందించారు. ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. వంట గదిని పరిశీలించారు. బడిలో మధ్యాహ్న భోజనం నిలిచిపోవడానికి గల కారణాలను తెలుసుకున్నారు. హెచ్ఎం సాంబయ్య, ఉపాధ్యాయుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం తయారుచేసేలా చర్యలు చేపట్టారు. వంట నిర్వాహకులు ముందుకు వచ్చే వరకు భోజనం తయారు చేయాలని ఆదేశించారు. మధ్నాహ్న భోజనాన్ని విద్యార్థులు అందించారు. మూడు రోజులుగా భోజనం అందక ఇబ్బందులు పడిన విద్యార్థులు మధ్యాహ్న భోజనంతో కడుపు నింపుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

నర్సరీల తనిఖీ

తంగళ్లపల్లి, జూన్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని బద్దనపల్లి, రామన్నపల్లె, బస్వాపూర్‌గ్రామాల్లోని నర్సరీలను ఎంపీడీవో లక్ష్మీనారాయణ గురువారం తనిఖీచేశారు. అలాగే ఎస్ఎస్‌జీ 2025 తీరును పరిశీలించారు.

చదువును నిర్లక్ష్యం చేయొద్దు..
- కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ 8

జిల్లాలో భారీగా ఎస్ఐల బదిలీలు

వేములవాడ పట్టణాభివృద్ధికి కృషి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ జూన్ 26 (ఆంధ్రజ్యోతి): వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని 13,14,15,16 వార్డుల్లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్లు, సీసీ కల్వర్టుల నిర్మాణనికి గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా ముందుకు పోతున్నామన్నారు. పట్టణంలో 34కుల సంఘ భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామన్నారు. వేములవాడ పట్టణంలో ఇంత పెద్దఎత్తున కుల సంఘాలకు నిధులు ఎవరు కూడా ఇవ్వలేదన్నారు. సంతోష్‌నగర్‌లో మహిళలు బతుకమ్మ తెప్ప నిర్మాణం చేపట్టవాల్సిందిగా కోరగా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. గతంలో తాగునీటి సరఫరా కోసం ఇదే కాలనీలో రూ. 15 కోట్లతో తాగునీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు వెడల్పులో కొంత మందికి ఇబ్బంది కలుగుతుందని దాని పట్ల బాధ ఉందని అన్నారు. రోడ్డు వెడల్పు ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న కార్యక్రమం కాబట్టి నిర్వాసితులతో మాట్లాడి ముందుకుపోవడం జరిగిందన్నారు. దుకాణాలు కోల్పోతున్న వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆలోచనలు చేస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.76 కోట్లతో టెండర్ కానున్నట్లు తెలిపారు. పది సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నా ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మద్దతు అందజేయాలన్నారు. అందరి ఆలోచనలకు అనుగుణంగా వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణసదుపాయం పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో జులై 7, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు	రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు	రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్ - అల్వాపూరి టౌన్‌షిప్		శాఖ పేరు: హైదరాబాద్ - బేగంపేట్		శాఖ పేరు: కూకట్‌పల్లి - నిజాంపేట్	
728657000076	రాజేందర్ రెడ్డి పి	018357000273	అజయ్ కుమార్ సమీట్	180562004083	ఎ. వెంకటరమణ శాస్త్రి
శాఖ పేరు: హైదరాబాద్ - బహదూర్‌పుర		శాఖ పేరు: హైదరాబాద్ - కూకట్‌పల్లి		శాఖ పేరు: లింగంపల్లి	
736262000571	మహ్మద్ యూసుఫ్	631262037231	గొగిరెడ్డి శివశంకర రెడ్డి	762162000582	పంకజ్ కుమార్ ఝా
శాఖ పేరు: హైదరాబాద్ - హైదర్‌నగర్		శాఖ పేరు: హైదరాబాద్ - మాదాపూర్		762162000728	పటోళ్ల శివకుమార్
542462000056	ప్రకాష్ మూర్తి	004062029990	[illegible]	శాఖ పేరు: మణికొండ - తెలంగాణ	
శాఖ పేరు: హైదరాబాద్ - ఐమేజ్ గార్డెన్స్		శాఖ పేరు: హైదరాబాద్ - మలక్‌పేట్		322257000141	అరుణా దేవి రమా కుమారి పరిటాల
720362000624	అల్లూరు కుమారి	059662002990	మహ్మద్ అబ్దుల్ రవూఫ్ ఫరూఖ్	శాఖ పేరు: మోహన్‌రావు పేట	
శాఖ పేరు: హైదరాబాద్ - కోటి		శాఖ పేరు: హైదరాబాద్ - నల్లకుంట		220862002177	గుర్రాల ప్రవీణ్
194162001367	మురళీ సిబ్బూర్	037062008625	సాయిలక్ష్మి జి.	శాఖ పేరు: సికిరిశాల	
శాఖ పేరు: హైదరాబాద్ - లంగర్‌హౌస్		శాఖ పేరు: జనగాం		380062007628	తండు లక్ష్మయ్య
236462001458	రాజేందర్ రెడ్డి పి	070362017443	ఇక్బాల్ అహ్మద్ మహమ్మద్	శాఖ పేరు: నల్గొండ	
236462001590	రాజేందర్ రెడ్డి పి	శాఖ పేరు: కరీంనగర్		059962009146	నందికొండ సౌజన్య
శాఖ పేరు: హైదరాబాద్ - మొయినాబాద్		043862008037	గుగులోతు సందీప్‌కుమార్	శాఖ పేరు: పరకాల	
727462000463	బొడ్డు రోహిత్ గౌడ్	శాఖ పేరు: కరీంనగర్ - టవర్ సర్కిల్		749257000019	ఉడెల్లి రవీందర్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - రామంతాపూర్		756462000982	గుగులోతు సందీప్‌కుమార్	శాఖ పేరు: సంగారెడ్డి	
412262000687	మూరళ్ల సద్భర్	శాఖ పేరు: కోటనవాబవిల్లి		131262010288	మారెల్లి జలపతి
412262001011	రమేష్ దొండి	222262001604	పరంం భయన్న	శాఖ పేరు: షాద్‌నగర్	
412262001014	రమేష్ దొండి	222262001574	బొడ్డ బాలరాజు	379962005776	రవికుమార్
శాఖ పేరు: హైదరాబాద్ - సాగర్ సొసైటీ		శాఖ పేరు: కొత్తగూడెం		శాఖ పేరు: శంకరపల్లి	
469762000152	నగేష్ బాబు దున్న	068562007642	కొత్తపల్లి వరప్రసాద్	727062000517	మాధవరెడ్డి బొరెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - అత్తాపూర్				శాఖ పేరు: వరంగల్	
041062006427	మూరళ్ళ వెంకన్న మురళీ మోహన్			020162012819	జ్యోతి ఎ
				శాఖ పేరు: న్యూ ముంబై - కమోటే	
				148662000875	జాదవ్ సందీప్
				148662001254	జాదవ్ సందీప్

తేది : 27.06.2025
ప్రదేశం: హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, నల్గొండ, జనగాం, హన్మకొండ, మెదక్, సంగారెడ్డి, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, వనపర్తి, నిజామాబాద్, భద్రాద్రి (కొత్తగూడెం)

సం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

లీజుకు ఇవ్వబడును

★ కరీంనగర్ 7 హిల్స్ రోడ్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో హాస్పిటల్ రన్నింగ్‌లో ఉన్న న్యూ బిల్డింగ్‌లో 1, 2, 3 ఫ్లోర్స్ 9900 S.F.T విత్ ఫుల్ ఫర్నీష్డ్, లిఫ్ట్ గల బిల్డింగ్ హాస్పిటల్స్‌కు లీజుకు ఇవ్వబడును. సెల్ : 98494 14849

AJK-238182

పాస్‌పోర్ట్ పోయినది

★ నేవూరి శ్రీకాంత్ S/o. నర్సయ్య చొప్పదండి, జి: కరీంనగర్ అను నాయొక్క పాస్‌పోర్టు నెం. P2794205 గలది ఇల్లు కిరాయి మారుతున్న సమయంలో పోయింది. దొరికినవారు సంప్ర : సెల్ : 93460 83755

AJK-238342

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 9703618691, 9985410640
జగిత్యాల, మెట్‌పల్లి :- సెల్ : 99854 11262
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

ఆంధ్రజ్యోతి లో మీ శ్రేయస్సు కోరే వారికి అందించండి...

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ ఆత్మీయులలో..
మీ సహోద్యోగులలో...
మీ కుటుంబ సభ్యులలో...
ఎవరైనా రిటైర్ అవుతున్నారా ?

అందిస్తుంది సులువైన మార్గం పదవీ విరమణ ప్రకటనలకు 25% రాయితీ కల్పిస్తుంది

అలాంటి వారు తమ విధి నిర్వాహణలోని అనుభవాలు, సలహాలు, సూచనలు ఇచ్చి మీ అభివృద్ధికి మార్గదర్శకులై ఉంటారు. అయితే వారికి తీపి గుర్తుగా, మీ అమూల్యమైన కానుకగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి... పదవీ విరమణ శుభాకాంక్షల అక్షర సుమాంజలులు...

ఆంధ్రజ్యోతి కార్యాలయం ప్రకటనల విభాగము

కరీంనగర్ సెల్ : 99854 11278, 99859 21353, 97036 18691, 99854 10640, పెద్దపల్లి సెల్ : 95509 00238
జగిత్యాల సెల్: 99854 11262, వేములవాడ, సిరిసిల్ల సెల్: 99854 11063

ఉరి వేసుకొని యువకుడి బలవన్మరణం


అఖిలేష్(ఫైల్)

ఇల్లందకుంట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన గుత్తికొండ అఖిలేష్(22) గురువారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలప్రకారం.. అఖిలేష్ బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతంఖాళీగానే ఉంటున్నాడు. జల్సాలకు అలవాటుపడి గతంలో తనమిత్రుల దగ్గర అప్పులుచేశాడు. ఆఅప్పులను తల్లిదండ్రులు తీర్చారు. అయినప్పటికీ అతడు మళ్లీ కొంద రివద్ద అప్పులుచేశాడు. లోన్‌యాప్‌లో కూడా అప్పు తీసుకున్నాడు. ఆ అప్పులు తీర్చే మార్గం లేక ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పలేక తీవ్రమనస్థాపానికిగురై గురువారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని మృతిచెందాడు. అఖిలేష్ తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమో దుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ట్రైనీఎస్ఐ దీపక్ కుమార్ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

మానకొండూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్ గ్రామానికి చెందిన మోటం శ్యాం(24) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు సీఐ సంజీవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన మోటం శ్యాం కుమారుడి జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి జరిగాయి. కాగా గురువారం తెల్లవారు జామున చూసే సరికి శ్యాం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అత్త,మామలు పస్తం కనుకవ్వ-పోచయ్య, బావమరిది రాజు, భార్య కావ్య అధికంగా డబ్బులు సంపాదించాలని ఒత్తిడి చేయడంతోనే శ్యాం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు శ్యాం తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ మేరకు శ్యాం తల్లి అయిలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డిపేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లి గ్రామశివారులో కామారెడ్డి- సిరిసిల్ల ప్రధాన రహదారిపై గురువారం కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం లక్ష్మీదేవుపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు భారతి, రమేశ్‌లు తీవ్రగాయాలపాలయ్యారు. క్షతగాత్రులను 108లో సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. రమేశ్ తన భార్య భారతితో కలిసి కారులో కామారెడ్డి నుంచి ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి వెళుతున్న క్రమంలో రాచర్లగొల్లపల్లి గ్రామశివారులో అదుపుతప్పింది. అతివేగం వల్ల వాహనం నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని రోడ్డుపైఉన్న వాహనాన్ని తొలగించారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

పికప్ వాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు


గాయపడిన సారయ్య

వీణవంక, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో పికప్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలయినట్లు గ్రామస్థులు తెలిపారు. బేతిగల్ గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ మోరె సారయ్య, శ్రీరామ్‌సంపత్ ద్విచక్రవాహనంపై వీణవంకకు వెళ్తున్నారు. ఈ క్రమంలో పికప్ వాహనం ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను చికిత్సనిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఉపాధ్యాయులకు పాఠశాలల తనిఖీ బాధ్యతలు



- వ్యతిరేకిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు
- ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్

కరీంనగర్ టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు దిగజారి పోతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. లక్షల రూపాయలు ఖర్చు చేసైనా సరే.. పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారు. ఇది ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్యపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితులను అధిగమించడానికి, పాఠశాలలపై పర్యవేక్షణ పెంచడానికి రాష్ట్ర విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యాలయాలను తనిఖీ చేసేందుకు ఉపాధ్యాయులను నియమించనుంది. ఈ ఉపాధ్యాయులు పాఠశాలలను తనిఖీ చేసి, పరిశీలించిన అంశాలను ఎప్పటికప్పుడు జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీతో ఉపాధ్యాయులను తనిఖీ చేయాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ మూడు రోజుల క్రితం ఆదేశాలు జారీ చేశారు.

● ఇలా ఎంపిక చేస్తారు..

పదేళ్ల అనుభవం ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను లేదా ఎస్టీటీలను నియమించి, వీరితో ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేయించాలి. రోజుకు రెండు పాఠశాలలు వీరు పరిశీలించాలి. యూపీఎస్‌లకు పదేళ్ల అనుభవం ఉన్న స్కూల్ అసిస్టెంట్లు నియమించుకుని రోజుకు రెండు పాఠశాలలను తనిఖీ చేయించాలి. ఉన్నత పాఠశాలలకు పదేళ్ల అనుభవం ఉన్న ప్రధానోపాధ్యాయలను ఎంపిక చేయాలి. వీరు రోజుకు ఒకటి చొప్పున ఉన్నత పాఠశాలలను తనిఖీ చేయాలి. అర్హతల ఆధారంగా దరఖాస్తు చేసుకుంటే కమిటీ వీరిని ఎంపిక చేస్తుంది.

అభ్యంతరం తెలుపుతున్న సంఘాలు..

పాఠశాలల తనిఖీతోపాటు పర్యవేక్షణ బాధ్యతలు ఉపాధ్యాయులకు అప్పగించే విధానంపై పలు ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరం తెలుపుతున్నాయి. ఇప్పటికే స్కూల్ కాంప్లెక్స్‌లో హెచ్ఎంలు, ఎంఈవోలు, సీఆర్పీలు ఉన్నారు. జీహెచ్ఎంల పర్యవేక్షణలో ఉన్నత పాఠశాలలను స్కూల్ అసిసెంట్లతో తనిఖీ చేయించడం సరైంది కాదని పలువురు ప్రధానోపాధ్యాయులు అంటున్నారు. తనిఖీ చేసే ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు ఎంతవరకు సహకరిస్తారు అనేది అందరిలో ఉత్పన్నమవుతున్న ప్రశ్న. మండలానికి ముగ్గురిని నియమించడం వల్ల జిల్లాలో మంది ఉపాధ్యాయులు పాఠశాలలకు దూరం రావాల్సి వస్తోంది. ఈ కొత్త విధానం బోధనపై ప్రభావం చూపుతుందని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

జంకె రామచంద్రారెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు



పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలు ఉపాధ్యాయులకు అప్పగించడం అనాలోచిత చర్య. రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను పర్య వేక్షించడానికి ఉపాధ్యాయులను నియమించడం తీవ్ర సమస్యలకు దారి తీస్తుంది. పాఠశాలల్లో బోధనా కుంటుపడుతుందని ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ప్రభుత్వ నిర్ణయం సరైంది కాదు...

చకినాల రామ్మోహన్, స్కూల్ అసిస్టెంట్



ఉపాధ్యాయులకు తనిఖీ బాధ్యతలు అప్పగించడం వల్ల ఆయా పాఠశాలల్లో బోధన స్తంభించిపోతుంది. ఒకవైపు ప్రభుత్వం రాష్ట్రమంతా అన్ని పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని చెబుతూనే ఇలాంటి చర్యలకు పాల్పడడం అనాలోచితమైన చర్య. పూర్తి స్థాయిలో పర్యవేక్షణ అధికారులను, తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలి.

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట రూ. 7.32లక్షల మోసం

● రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు సైబర్ నేరస్థుల అరెస్ట్


సైబర్ నేరస్థులను అరెస్ట్ చూపుతున్న ఎస్పీ మహేశ్ బి గీతే

సిరిసిల్ల క్రైం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే అధికంగా డబ్బులు వస్తాయని నమ్మించి రూ.7.32 లక్షలు స్వాహాచేసిన ఇద్దరు సైబర్ నేరస్థులను గురువారం అరెస్ట్ చేశామని ఎస్పీ మహేశ్ బి గీతే తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. జిల్లాలోని చందుర్తి మండలంలోని దేవుని తండాకు చెందిన గుగులోతు రమేశ్ అనే యువకుడు సాఫ్ట్‌వేర్‌ఉద్యోగం (వర్క్‌ఫ్రం హోం) చేస్తున్నాడు. డిసెంబరు 2, 2024 తన మొబైల్‌కి ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో ఇన్వెస్ట్‌చేస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పి రమేశ్ వెబ్ అప్లికేషన్‌కు లింకు వచ్చింది. ఈ లింక్‌ద్వారా రూ.2500 పెట్టుబడి పెట్టడంతో వెబ్‌లో ఎక్కువ డబ్బులు కనిపించ డంతో నిజమేనని నమ్మి రమేశ్ పలువిడతలుగా రూ.7.32లక్షలు పెట్టుబడి పెట్టాడు. దీంతో రెండు రోజుల తర్వాత అమౌంట్ విత్‌డ్రా చేయడానికి ప్రయత్నించిన రమేశ్‌కు విత్‌డ్రా కావడం లేదని తెలియడంతోపాటు సైట్ క్లోజ్ అయింది. ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట మోసపోయానని తెలుసుకొని బాధితుడు రమేశ్ డిసెంబరు8, 2024 చందుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదుచేసి చందుర్తి సీఐవెంకటేశ్వర్లు, సైబర్‌క్రైం ఎస్ఐ జునైద్, హెడ్‌కానిస్టేబుల్ గంగారాం, కానిస్టేబుల్ మహేశ్ సాంకేతికత ఆధారంగా విచారణచేపట్టారు. ఇందులో భాగంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలిగార్‌జిల్లా పిల్లోనా మండలంలోని సీపూర్ గ్రామానికి చెందిన కిపిల్‌శర్మ(21), ఇస్మాయిల్‌పూర్ గ్రామానికి చెందిన పంకజ్ కౌశిక్(24)ను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా సైబర్‌నేరస్థులను చాకచక్యంగా పట్టుకున్న సైబర్‌క్రైం బృందాన్ని ఎస్పీ అభినందించారు.

రెస్టారెంట్‌లో తనిఖీలు

● ఆహార పదార్థాలు సీజ్, కేసు నమోదు

జ్యోతినగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఎన్టీపీసీ ప్రధాన రహదారి టీటీఎస్‌గేట్ సమీపంలోని జేజే రెస్టారెంట్‌లో గురువారం జిల్లాఫుడ్‌సేఫ్టీ సిబ్బంది ఆకస్మికతనిఖీలు చేశారు. జిల్లాఇన్‌చార్జి ఫుడ్‌సేఫ్టీఅధికారి అనూష (ఫుడ్ఇన్‌స్పెక్టర్) ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. కాలంచెల్లిన ఆహార పదార్థాలు, మసాలాలు, సాస్‌లు, ఇతర వస్తువులను సీజ్ చేశారు. రెస్టారెంట్‌నిర్వాహకులపై కేసునమోదు చేశారు.

దేవాలయంలో చోరీ

రామడుగు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపాల్‌రావుపేటలోని హనుమాన్‌ఆలయంలో చోరీజరిగింది. బుధవారం అర్ధరాత్రి దొంగ హుండీని పగలగొట్టి అందులోని డబ్బులు చోరీచేశాడు. హుండీలో సుమారు 20నుంచి 25వేల వరకుడబ్బులు ఉంటాయని దేవాలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్లై రాజు తెలిపారు.

సీపీఎస్ నిధులు ఖాతాలలో జమచేయాలి

సుభాష్‌నగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్ నిధులను ఖాతాల్లో జమచేయాలని టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లో టీఎన్‌జీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పథకం ద్వారా ఉద్యోగుల వేతనాల్లో నుంచి రికవరీచేసిన కాంట్రిబ్యూషన్13నెలలుగా ఖాతాల్లో జమచేయకపోవడం ఆందోళనకు గురి చేస్తుందన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు క్లియర్ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా ఉద్యోగుల సభ్యత్వానికి సంబంధించిన రూ.50 వేలచెక్కును రాష్ట్రఅధ్యక్షుడు మారంజగదీశ్వర్‌కు అందజేశారు.

చెలరేగుతున్న మట్టి మాఫియా

● కనుమరుగవుతున్న ఎర్రమట్టి గుట్ట

● వెదురుగట్టు నుంచి పెద్దపల్లికి వందలాది ట్రిప్పులు

రెండు జిల్లాల సరిహద్దులో మట్టి మాఫియా చెలరేగిపోతోంది. అడ్డూఅదుపు లేకుండా పట్టపగలే గుట్టను మాయం చేస్తున్నారు. వందలాది ట్రిప్పుల ఎర్రమట్టిని టిప్పర్ల ద్వారా తరలించుకుపోతున్నారు. - చొప్పదండి(ఆంధ్రజ్యోతి)


వెదురుగట్టు గుట్ట నుంచి మట్టిని తోడుతున్న ఎక్స్‌కావేటర్

చొప్పదండి మండలం వెదురుగట్టు శివారులోని ఎర్రమట్టి గుట్ట క్రమంగా కనుమరుగైపోతోంది. కరీంనగర్ జిల్లాలో ఎక్కడ ఎర్రమట్టి అవసరమున్నా ఈ గుట్ట నుంచి ప్రభుత్వశాఖలు అధికారికంగా తీసుకుపోతుండేవి. కరీంనగర్‌లోని ఉజ్వల పార్కు, పాత కలెక్టరేట్, కొత్త కలెక్టరేట్ నిర్మాణం మొదలుకొని ప్రస్తుతం నిర్మితమవుతున్న వరంగల్ హైవేకు ఇక్కడి గుట్టనుంచి మట్టిని తరలించారు. ప్రభుత్వ పనులు, హైవే పనుల పేరుతో అక్రమా ర్కులు పట్టపగలే పదుల సంఖ్యలో ఎక్స్‌కా వేటర్‌లతో మట్టిని తీసి టిప్పర్ల ద్వారా తరలిం చుకుపోతున్నారు. వెదురుగట్టు శివారులోని ఈ గుట్ట నుంచి ఎలిగేడు మండలంలోని డి-86కాలువ వెంబడి సుల్తానాబాద్ మీదుగా పెద్దపల్లి జిల్లాకు ఎర్రమట్టిని తరలించి వేలాది రూపాయలకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. చొప్పదండి, ఎలిగేడు మండలాల గ్రామప్రజలకు హైవేపనులకు మట్టిని తరలిస్తున్నామని, అనుమతులు ఉన్నాయంటూ చెబుతూ పట్టపగలే మట్టిని తరలించుకుపోతున్నారు. చొప్పదండి, ఎలిగేడు మండలాలకు చెందిన కొందరు మాఫియాగా మారి ఈ మట్టిదందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. చొప్పదండి, ఎలిగేడు అధికారులను సరిహద్దు పేరుతో పక్కదారి పట్టిస్తూ అక్రమార్కులు గుట్టను మాయం చేస్తున్నారు. జిల్లాలోనే పేరొందిన ఎర్రమట్టి గుట్ట కాలక్రమేనా కనుమరుగయ్యే అవకాశం ఉంది. రెండు మండలాల అధికారులు పటిష్టచర్యలు తీసుకొని మాఫియాను కట్టడిచేసి ఎంతోవిలువైన ఎర్రమట్టి తరలింపును నిలిపివేసి గుట్టను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మట్టిగుట్టపై ఉన్న చెట్లను సైతం ఎక్స్‌కావేటర్‌లతో పెకిలించేస్తున్నారు. చెట్లను తొల గించి రోడ్డును కూడా నిర్మించుకొని దర్జాగా మట్టిని తరలించి పచ్చదనాన్ని హరిస్తున్నారు అక్రమార్కులు.

ఎక్స్‌కావేటర్ పేరిట ఆన్‌లైన్ మోసానికి పాల్పడిన ఇద్దరి అరెస్ట్


నిందితులను అరెస్ట్ చూపుతున్న సీఐ మొగిలి

సిరిసిల్ల క్రైం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఓవెంచర్‌లో చెట్లను చదును చేయడానికి ఎక్స్‌కావేటర్ కావాలని, ఆన్‌లైన్ ఎంట్రీ ఫీజు పేరిట మోసానికి పాల్పడిన రంగారెడ్డి జిల్లా బాలాపూర్ గ్రామానికి చెందిన గోల్కొండ చందుకుమార్(28), చింతపంటి పవన్‌కుమార్(25)లను గురువారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామని సిరిసిల్లరూరల్ సీఐ మొగిలి తెలిపారు. తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేటకు చెందిన ఎక్స్‌కావేటర్ యజమాని మల్యాల శ్రీనివాస్‌కు ఫోన్‌చేసి వెంచర్‌లో చెట్లను చదును చేయడానికి పని ఉందని ఎక్స్‌కావేటర్ కావాలని ఇందుకు ఎంట్రీ ఫీజు రూ.9వేలు చెల్లించాలని నమ్మించారు. దీంతో స్కానర్ ద్వారా రూ.9వేలు చెల్లించగా ఆ తర్వాత బాధితుడు ఫోన్‌చేస్తే స్పందించకపోవడంతో మోసపోయానని తెలుసుకొని తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశాడు. ఇదేవిధంగా ముస్తాబాద్ మండలంలోని ఆవునూరులో ఇద్దరు ఎక్స్‌కావేటర్ యజమానులను, ఎల్లారెడ్డిపేట మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన ఒక ఎక్స్‌కావేటర్ యజమానిని పని ఉందని నమ్మించి ఎంట్రీఫీజు పేరిట చెల్లించి మోసపోయారని ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టి నేరస్థులను పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకోవడంతో ఇద్దరిని అరెస్ట్‌చేసి రూ.30వేలు, మూడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించామని ఆయన తెలిపారు.

ఈత చెట్ల ధ్వంసం ఘటనలో ముగ్గురిపై కేసు

ఎల్లారెడ్డిపేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్ తండాలోని గీత కార్మికులు పెంచుతున్న ఈత చెట్లను అనుమతి లేకుండా ధ్వంసం చేసిన సంఘటనలో అదేగ్రామానికి చెందిన గురిజాల అనిల్‌రెడ్డి, గురిజాల మల్లారెడ్డి, ట్రాక్టర్ డ్రైవర్ ధరావత్ లక్ష్మణ్‌లపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ గురువారం తెలిపారు. ట్రాక్టర్‌ను స్వాధీనపర్చుకున్నామని పేర్కొన్నారు. అనుమతి లేకుండా భూముల్లో పెంపకం చేపడుతున్న ఈత మొక్కలు, చెట్లను తొలగిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు.

డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తులపై కేసు నమోదు

వీణవంక, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సంగే ప్రతాప్ అనే రైతును బెదిరించి డబ్బులు వసూలు చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. పోలీసులు కథనం ప్రకారం.. సంగే ప్రతాప్ తన పొలం పక్కనున్న కుంటలోని మట్టి పొలంలో పోసుకున్నాడు. ఇందుకు తమకు ఐదు వేల రూపాయలు ఇవ్వాలని లేదంటే అధికారులకు ఫిర్యాదు చేస్తామని, మీడియాలో వేసి కేసులు పెట్టిస్తామని భయ భ్రాంతులకు గురిచేసి బెదిరించినట్లు తెలిపారు. ఈ మేరకు బాధి తుడు సంగే ప్రతాప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అత్యాచారం కేసులో పదేళ్ల జైలు శిక్ష

కోల్‌సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని శివాజీనగర్‌కు చెందిన మతి స్థిమితంలేని యువతిపై అత్యాచారానికి పాల్పడిన ఆకుల గట్టయ్య (58) అనేవ్యక్తికి గురువారం గోదావరిఖని అడిషనల్ జిల్లా సెషన్‌కోర్టు న్యాయమూర్తి కే శ్రీనివాసరావు పదేళ్ల జైలుశిక్ష, రూ.2వేల జరిమానా విధించారు. కేసుకుసంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శివాజీనగర్‌కు చెందిన బాధితురాలు మతిస్థిమితం లేకపోవడంతో తల్లివద్దనే ఉంటుంది. అదే కాలనీకి చెందిన ఆకుల గట్టయ్య భార్య బొందమ్మ విదేశాల్లో ఉన్న కూతురు వద్దకు వెళ్లింది. దీంతో అతడు మతి స్థిమితం లేని యువతిపై కన్నేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. 2019 ఫిబ్రవరి 11న బాధితురాలికి కడుపునొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆమె గర్భవతి అని వైద్యులు గుర్తించారు. దీంతో కూతురు గర్భవతి అయ్యేందుకు కారణమైన గట్టయ్యపై చర్యలు తీసుకోవాలని బాధితురాలి తల్లి గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఫిబ్రవరి 20, 2019న వన్‌టౌన్ సీఐ పర్స రమేష్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసు అడిషనల్ జిల్లా సెషన్ కోర్టులో విచారణకు రాగా కోర్టు లైజనింగ్ ఆఫీసర్, హెడ్ కానిస్టేబుల్ కొత్తకొండ శంకర్, ఏపీపీ జ్యోతిరెడ్డి, రాములు సాక్ష్యులను విచారించి నేరం రుజువు చేయించారు. దీంతో దోషి గట్టయ్యకు 10ఏళ్ల జైలు శిక్షను విధించారు. దోషికి శిక్ష విధించడంలో కృషి చేసిన వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ రమేష్ అభినందించారు.

చోరీ కేసులో ఆరు నెలల జైలు శిక్ష

జగిత్యాల క్రైం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : దొంగతనం కేసులో ఒకరికి ఆరు నెలల జైలుశిక్షతోపాటు రూ.200జరిమానా విధిస్తూ ఫస్ట్ అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీనిజ కోహిర్‌కార్ గురువారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ ప్రాంతానికి చెందిన బొమ్మ గంగరాజు అనే మహిళ తన ఇంటికి తాళంవేసి 2018అక్టోబరు 30న బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లింది. అదే రోజు సాయంత్రం ఇంటికి తిరిగి రాగా తాళాలు పగులుగొట్టి ఉండడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తి బంగారు ఆభరణాలు దోచుకవెళ్లినట్లు అప్పటి పోలీసులు కేసు నమోదుచేశారు. దర్యాప్తులో పట్టణంలోని 48వవార్డు తారకరామనగర్‌కు చెందిన అక్తర్ అనే వ్యక్తి దొంగతనానికి పాల్పడట్లు గుర్తించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ రావు సరైన సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ఏపీపీ రాజేశ్ కేసు వాదించారు. నేరం రుజువు కావడంతో ముద్దాయి అక్తర్‌కు జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ముద్దాయికి శిక్ష పడడంలో కృషిచేసిన పోలీస్ అధికారులను ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

కొడుకును చూడడానికి వచ్చి.. తుదిశ్వాస విడిచిన తల్లి

● బాగా చదువుకోవాలని కుమారుడికి హితవు..

● ఆపై కొద్దిసేపటికే గుండెపోటుతో హఠాన్మరణం

● వేములవాడ సంస్కృత పాఠశాలలో ఘటన


చందన(ఫైల్)

వేములవాడ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : హాస్టల్లో ఉండి చదువుకుంటున్న కొడుకును చూడడానికి వచ్చిన ఓ తల్లి అక్కడే గుండె పోటుతో హఠాన్మరణం చెందింది. ఈ సంఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో చోటుచేసుకుంది. జగిత్యాలజిల్లా పొలాసకు చెందిన చందన-నరేష్ దంపతుల కుమారుడు సుశాంత్ వేములవాడ పట్టణంలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ సంస్కృత పాఠశాలలో ఆరోతరగతిలో ప్రవేశం లభించడంతో గత గురువారం పాఠశాలలో చేరాడు. వారంరోజుల క్రితం ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లి హాస్టల్లో ఉండి చదువుకుంటున్న కొడుకు సుశాంత్‌ను చూడడానికి తల్లిదండ్రులు చందన, నరేష్ గురువారం వేములవాడ పట్టణంలోని సంస్కృతపాఠశాలకు వచ్చారు. కొడుకుతో కొద్దిసేపు ముచ్చటించారు. తల్లి చందన(30)కొడుకుతో మాట్లాడుతూ 'మంచిగా చదువుకో కొడుకా..' అని చెప్పడంతోపాటు 'ఇంటికి వస్తావా.. హాస్టల్‌లో ఉంటావా' అని అడిగింది. చదువుకో మని బుద్ధిమాటలు చెప్పిన తర్వాత కొద్దిసేపటికి చందన పై అంతస్తులో ఉన్న వాష్‌రూమ్‌కి వెళ్లి అక్కడే కుప్పకూలింది. ఎంతకీ వాష్‌రూమ్ నుంచి బయటకు రాకపోవడంతో గమనించిన పాఠశాల సిబ్బంది ప్రిన్సిపాల్ మల్లారెడ్డికి సమాచారం అందించారు. అప్పటికే అపస్మారకస్థితికి చేరుకున్న ఆమె మాట్లాడకపోవడంతో ప్రిన్సిపాల్ మల్లారెడ్డి ఉపాధ్యాయులతోకలిసి చందనకు సీపీఆర్ చేశారు. అప్పటికే పాఠశాలలో విద్యార్థులకు వైద్యపరీక్షలు చేసేందుకు వచ్చిన ఆర్బీ ఎస్కే వైద్యబృందం చందనను పరిశీలించి 108లో ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసు పత్రికి చేరేలోగానే చందన గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

నకిలీలతో జాగ్రత్త..

● మార్కెట్లో నకిలీ క్రిమిసంహార మందులు, ఎరువులు

● అజాగ్రత్తగా ఉంటే అంతే సంగతులు

● రైతులకు సూచిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు


జమ్మికుంటలో ఎరువుల దుకాణం తనిఖీ

జమ్మికుంట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్‌లో వ్యవసాయంలో పురుగుల మందులు, ఎరువుల వినియోగం అధికంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో మార్కెట్లోకి నకిలీ మందులు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ సీజన్‌లో ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేసే విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. అజాగ్రత్తగా ఉంటే మోసపోయే అవకాశం ఉంది. నిషేధిత పురుగుల మందులు కొనుగోలు చేస్తే మోసపోవడం ఖాయమని అధికారరులు చెబుతున్నారు.

● తక్కువ ధరకు వస్తుందని మోసపోవద్దు..

పంట దిగుబడి అధికంగా వస్తుందని కొందరు అనుమతులేని కంపెనీల ఉత్పత్తులు, నాసిరకం, కల్తీ ఎరువులు, మందులు అంటగట్టే అవకాశం ఉంది. దుకాణంలో తక్కు వ ధరకే పురుగుల మందులు, ఎరువులు ఇస్తున్నారని, వాటిని కొనుగోలు చేయవద్దని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. అసలు అవి కంపెనీ మందులేనా, లేక స్థానికంగా తయారు చేసి విక్రయిస్తున్నారా అని పరిశీలించాలి. ఎరువులు కొనుగోలు చేసినపుడు తప్పనిసరిగా బిల్లులను తీసుకోవాలి. లైసెన్స్ లేని దుకాణాల వద్ద కొనుగోలు చేయవద్దు.

● అనుమానం వస్తే ఫిర్యాదు చేయాలి..

ఎవరైనా లైసెన్స్ లేకుండా విత్తనాలు, ఎరువులు, మందులను విక్రయిస్తే వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలి. లాట్ నంబర్, తయారు చేసిన తేదీ, ఎక్స్‌పైరీ డేట్ పరిశీలించాలి. దుకాణదారుడు, డీలర్ సంతకం చేసిన ఒరిజినల్ బిల్లును తీసుకోవాలి. విత్తనాలకు సంబంధించిన సంచులపై సీలు విప్పినట్లు అనుమానం వస్తే వాటిని తీసుకోవద్దు.

అనుమతి ఉన్న దుకాణాల్లో కొనుగోలు చేయాలి

షేక్ ఖాదర్ హుస్సేన్, జమ్మికుంట మండల వ్యవసాయశాఖ అధికారి



లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే ఎరువులు, మందులు కొనుగోలు చేయాలి. విక్రయదారుడు సంతకం చేసిన బిల్లులను మాత్రమే తీసుకోవాలి. క్రిమిసంహారక మందులను కొనుగోలు చేసేటప్పుడు డబ్బాపై ఉన్న వివరాలు పరిశీలించాలి. మందుల పిచికారీ గురించి ముద్రించిన కరపత్రాలు తీసుకోవాలి. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీ ధర్నాలు

● అనుమతి లేదని కాంగ్రెస్ నాయకుల అరెస్టు.. విడుదల



కాంగ్రెస్ నాయకులను వ్యానులో ఎక్కిస్తున్న పోలీసులు

మానకొండూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పోటాపోటీగా ధర్నాలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని బీఆర్ఎస్.. అర్హులకే చోటు కల్పించామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారులు, లబ్ధిదారులతో ధర్నా చేపట్టారు. దీంతో మానకొండూర్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. రెండు పార్టీల ధర్నాలతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు అప్రమత్తమై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్టుచేసి శంకరపట్నం పోలీసుస్టేషన్‌కు తరలించి కొద్దిసేపటికి విడుదల చేశారు.

అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు..: మాజీ ఎమ్మెల్యే

ఇందిరమ్మ పథకంలో కమీషన్లు తీసుకుంటూ అనర్హులకు చోటు కల్పించారని బీఆర్ఎస్ మాజీఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు. నియోజకవర్గంలోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఇంట్లోకి దూసుకెళ్లిన కారు

● తప్పిన ప్రాణాపాయం



నష్టపరిహారం చెల్లించాలని ఆందోళన చేస్తున్న ఇంటి యజమానులు, కాలనీవాసులు

ఎల్లారెడ్డిపేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారి పక్కన ఉన్న బాగమడి రాజయ్య ఇంటిలోకి ఓ కారు అతివేగంగా గురువారం దూసుకెళ్లింది. ఆ సమయంలో ఇంటితో పాటు ఆవరణలో ఎవరూ లేకపోవడం వల్ల ప్రాణనష్టం తృటిలో తప్పినట్లయింది. ఇంటి ముందు భాగం ధ్వంసమైంది. ఒక్కసారిగా భారీ శబ్దంతో రావడంతో ఇంటిలో ఉన్నవారు, కాలనీవాసులు కేకలువేస్తూ పరుగులు తీశారు. కామారెడ్డిజిల్లా తాడ్వాయి మండలకేంద్రానికి చెందిన కాశాగౌడ్ తన కారులో వేములవాడకు వెళ్లి రగుడు బైపాస్ నుంచి వెంకటాపూర్ మీదుగా స్వగ్రామానికి బయలుదేరాడు. వెంకటాపూర్ బైపాస్‌రోడ్డు మూలమలుపు వద్ద వాహనం అదుపు తప్పి అతివేగంగా రాజయ్య ఇంటిలోకి దూసుకెళ్లింది. కారు డ్రైవర్‌ను పట్టుకుని చితకబాదేందుకు కాలనీవాసులు సిద్ధమవడంతో అక్కడినుంచి తప్పించుకున్నాడు. దాంతో ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవడంతోపాటు తమకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఇంటి యజమానులు, కాలనీవాసులు కామారెడ్డి-సిరిసిల్ల ప్రధాన రహదారిపై ధర్నాచేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో శాంతించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

దుకాణంలోకి చొచ్చుకుపోయిన కారు

కోల్‌సిటీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని పైవింక్లయిన్ సెంటర్‌లో బుధవారం అర్ధరాత్రి తరువాత కారు షాపులోకి చొచ్చుకుపోయింది. కారు డ్రైవర్ మద్యం మత్తులో వేగంగా షటర్‌ను ఢీకొట్టాడు. దీంతో షటర్ ఊడి కిందపడింది. ఈ ఘటనతో షాపులో సామగ్రి ధ్వంసమయ్యాయి. ఎవరికి గాయాలు కాలేదు. పోలీసులు నగరంలోని అన్ని కూడళ్లలో డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు చేస్తున్నా కొందరుయువకులు అర్ధరాత్రి దాటిన తరువాత మద్యంమత్తులో ర్యాష్ డ్రైవింగ్‌చేస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు.

ఎర్తింగ్‌తో విద్యుత్ ప్రమాదాలకు చెక్





● ఎంసీబీల ఏర్పాటుతో కరెంట్ లీకేజీ నివారణ

● ఐదేళ్లకోసారి వైరింగ్ తనిఖీ చేసుకోవాలంటున్న నిపుణులు

గణేశ్‌నగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా 5,59,526 విద్యుత్ కనెక్షన్లు ఉండగా వాటిలో 3,84,411 కనెక్షన్లు గృహ విద్యుత్ అవస రాల కోసం తీసుకున్నవి. పదేళ్లలో జిల్లాలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయిలో పెరిగింది. కరెంట్ ప్రమాదాల తీవ్రత తగ్గించేందుకు ప్రతి భవనానికి ఎర్తింగ్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలనే నిబంధనలున్నాయి. జిల్లాలో ఎక్కువ శాతం భవనాలకు ఎర్తింగ్ పాయింట్లు లేవని విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారు. ఇళ్లలో వినియోగించే విద్యుత్ సామర్థ్యం ఆధారంగా ఎర్తింగ్ పాయింట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఎలక్ట్రికల్ సర్క్యూట్లను భూమికి అనుసంధానం చేస్తూ పైప్, ప్లేట్ ఎర్తింగ్‌తో భవనాల్లో పాయింట్లు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చని అధికారులు చెబుతున్నారు. పరిశ్రమలతో పాటు అపార్ట్‌మెంట్ల విద్యుత్ వైరింగ్ వ్యవస్థలో లోపాలను పరిశీలించేందుకు విద్యుత్ తనిఖీ(సీఈఐజీ)విభాగం ఉంది. గృహాలు, షాపుల్లో ఎలక్ట్రికల్ ప్రమాదాల నివారణకు ఎలాంటి ప్రత్యేక వ్యవస్థ లేదు. దీంతో తరచూ షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదాలు జరుగుతున్నాయి. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ నిబంధనల ప్రకారం ఐదేళ్లకొకసారి గృహాల్లో వైరింగ్‌ను తనిఖీ చేయించుకోవాలని అధికారులు చెబుతున్నారు. సింగిల్ సర్క్యూట్లో ఫేజ్, న్యూట్రల్ ఎర్త్ వైర్లు సమాన పరిమాణంలో ఉండేలా చూసుకోవాలి.



● ఏసీలు, గీజర్లతో జాగ్రత్త

పలు గృహాల్లో ఏసీలు, గీజర్లు ఏర్పాటు చేసుకుంటున్నా భవనాలకు ఎర్తింగ్ ఉందా, లేదా అనే విషయం పట్టించుకోవడం లేదు. ఏసీలు, గీజర్లు, వాషింగ్ మెషీన్, రిఫ్రిజిరేటర్లు, ఓవెన్లు ఉన్న ప్రతి ఇంటిలో ఎర్తింగ్ తప్పనిసరిగా ఏర్పాటు చేసు కోవాలి. దీనితో 90 శాతం ప్రమాదాలను అరికట్టవచ్చు.

● ఎంసీబీ, ఆర్ సీసీబీలు..

కరెంట్ సరఫరాలో లీకేజ్‌ను అరికట్టేందుకు ఎంసీబీ (మినియేచర్ సర్క్యూట్ బ్రేకర్) ప్రతి ఇంట్లో ఏర్పాటు చేసుకోవాలి. రెండు ఫేస్లు కలిసినప్పుడు, ఓల్టేజీలో హెచ్చుతగ్గులు తలెత్తినప్పుడు ఎంసీబీ వెంటనే ట్రిప్పయి కరెంట్ సరఫరా నిలిచిపోతుంది. ఇళ్లలో మైక్రో కరెంట్ ఇన్సులేషన్ లీకేజీలను అరికట్టేందుకు ఆర్ సీసీబీలు (రెడ్యువల్ కరెంట్ సర్క్యూట్ బ్రేకర్) ఏర్పాటు చేసుకోవాలి. చాలా ఇళ్లలో ఆర్సీబీలో ఏర్పాటు చేసుకోవడం లేదు. ఆర్సీసీబీ ఏర్పాటు చేసుకుంటే షార్ట్ సర్క్యూట్ అయితే వెంటనే విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. రెండేళ్లకోసారి ఇళ్లలో వైరింగ్ సామర్థ్యాన్ని తనిఖీ చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

● పైప్ ఎర్తింగ్

పైప్ ఎర్తింగ్ సులభమైన పద్ధతి. లోహపు పైపును భూమిలో నిలువుగా పాతిపెట్టి, దానికి తక్కువ రెసిస్టెన్స్ తీగతో విద్యుత్ పరికరాలకు జతచేస్తారు.. పైపు దిగువ భాగంలో ఉప్పు, బొగ్గు మిశ్రమం నింపుతారు. ఎర్తింగ్ విద్యుత్‌ను ప్రమాదం నుంచి రక్షణ కల్పిస్తుంది. ఎక్కడైనా విద్యుత్ లోపం తలెత్తి ఫాల్ట్ కరెంట్ వస్తే ఆ కరెంట్ భూమిలోకి వెళ్లి ప్రమాదాన్ని నిరోధిస్తుంది.

● ప్లేట్ ఎర్తింగ్

ఈ పద్ధతిలో పెద్ద లోహపు (60-60 సెంటీమీటర్లు) కొలతలు కలిగిన ప్లేటు 60 మీటర్ల లోతులో భూమిలో పాతిపెడతారు. ఈ ప్లేటును విద్యుత్ వ్యవస్థకు కనెక్ట్ చేస్తారు. ఏదైనా విద్యుత్ లోపం, షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు, ఆ కరెంట్ ఈ ప్లేట్‌తో సురక్షితంగా భూమిలోకి వెళ్లి విద్యుత్ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఎర్తింగ్ సిస్టమ్ పనితీరును అప్పుడప్పుడు తనిఖీ చేసుకోవాలి. ఎర్త్ పిట్లు ఇళ్ల బయట ఓ మూలన ఏర్పాటు చేసుకుంటే మంచిదని ఎలక్ట్రిషియన్లు సూచిస్తున్నారు. ఎర్తింగ్ పాయింట్లలో తేమ శాతం తగ్గిపోకుండా చూసుకోవాలి. పదిరోజులకు ఒకసారి నీరు పోయాలి.

మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

● సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ భారతి

మల్లాపూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మహిళాసంఘాలను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేయాలని సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ భారతి అన్నారు. గురువారం మల్లాపూర్ మండలకేంద్రంలో సెర్ప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు, కార్యదర్శులు, కోశాధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావడానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ మహిళలకు ఆదాయాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దేవరాజ్, రమ, జిల్లాసమాఖ్య అధ్యక్షరాలు తేజశ్రీ, సత్తమ్మ, సీసీలు రమేష్, లక్ష్మీరాజం, రాజు, స్రవంతి, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చిరుత కాదు హైనా

● అటవీశాఖ బీట్ అధికారి ప్రదీప్

మెట్‌పల్లి రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రంగరావుపేట శివారులో చిరుతపులి సంచారం అంటూ జరిగిన ప్రచారంలో వాస్తవం లేదని అటవీ శాఖ అధికారులు తేల్చారు. గురువారం రంగరావుపేట, కేసీఆర్‌తండా, పాటిమీది తండాగ్రామాలశివారులోని అటవీ ప్రాంతంలో బీట్‌అధికారి ప్రదీప్ సందర్శించారు. పాదముద్రలు గుర్తించారు. అవి హైనాగా నిర్ధారించారు. ఈప్రాంతంలో చిరుత ఆనవాళ్లు లేవని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు భయాందోళనకు గురికావద్దని సూచించారు. రైతులు పొలాలకు ఒంటరిగా కాకుండా ఇద్దరు లేక అంతకు ఎక్కువ మందిగుంపుగా వెళ్లాలన్నారు. అటవీ ప్రాంతంలోని పొలాలకు సంబంధించిన రైతులు అప్రమత్తంగా ఉండాలని, చీకటి పడేంత వరకుపొలాల్లో ఉండొద్దని ఆయా గ్రామాల్లోని రైతులు, ప్రజలకు సూచించారు.

ఆర్టీవో కార్యాలయంలో ఏసీబీ కలకలం

● ఏజెంట్లు, అధికారుల కుమ్మక్కుపై ఆరోపణలు ● రూ.60,450 స్వాధీనం ● విచారిస్తున్న ఏసీబీ డీఎస్పీ



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

పెద్దపల్లి టౌన్. జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఆర్టీవో కార్యాలయంలో ఏ పని కావాలన్నా ఏజెంట్లను ఆశ్రయించాల్సిందే. వారితో అధికారులు కుమ్మక్కై పనులు చక్కబెడుతుంటారు. లైసెన్సుల జారీ, పాతవాహనాల పునరుద్ధరణ, కొత్తవాహనాల రిజిస్ట్రేషన్ వంటి పనులు ఏజెంట్ల కనుసన్నల్లోనే జరిగిపోతుంటాయి. అయితే పెద్దపల్లి ప్రాంతీయ రవాణా కార్యాలయంపై వచ్చిన ఆరోపణలపై ఏసీబీ అధికారులు దృష్టిసారించారు. గురువారం ఉదయం అవినీతి నిరోధకశాఖ అధికారులు కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ కె.విజయ్‌కుమార్ నేతృత్వంలోని బృందం నిర్వహించిన తనిఖీలు ఆర్టీవో వర్గాల్లో కలకలం సృష్టించాయి. పలు పనుల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే పక్కా సమాచారంతోనే తనిఖీలు చేపట్టినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ సోదాల్లో భాగంగా, కార్యాలయంలో లెక్కల్లో చూపని 60,450 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తం కార్యాలయ సిబ్బంది వద్ద అక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. నగదు ఎవరి నుంచి, ఏ పనుల కోసం వసూలు చేశారని విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఆర్‌టీఓ కార్యాలయానికి వచ్చే ప్రజల నుంచి ఏజెంట్లు, అధికారులు కుమ్మక్కై ఏ విధంగా వసూలు చేస్తున్నారో తెలుసుకునే పనిలో ఉన్నామన్నారు. తనిఖీలకు సంబంధించి ఎలాంటి కేసులు నమోదు చేయలేదన్నారు. లభించిన ఆధారాలను, స్వాధీనం చేసుకున్న నగదుకు సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. కాగా, ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారనే సమాచారం తెలియగానే ఏజెంట్లు కార్యాలయాలు మూసి ఉడాయించారు.

ఆలయాల దర్శనానికి.. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

11 డిపోల్లో నేటి నుంచి ప్రారంభం

భగత్‌నగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): వివిధ పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శుక్ర వారం నుంచి ఉమ్మడి జిల్లాలోని 11డిపోల ద్వారా ప్రత్యేకబస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందించింది. కరీంనగర్ రీజియన్ వ్యాప్తంగా కరీంనగర్-1, కరీంనగర్-2, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, సిరిసిల్ల, వేములవాడ, హుజూరాబాద్, హుస్నాబాద్, గోదావరిఖని, మంథనిలో డిపోలు ఉన్నాయి. ఈ డిపోల నుంచి వివిధ ప్రాంతాల్లోని పుణ్యక్షేత్రాలకు బస్సులు నడిపించే ఏర్పాట్లు చేసింది. తక్కువ ధరలతో భక్తుల సౌకర్యార్థం టూర్ ప్యాకేజీలను ప్రక టించింది.

ప్రత్యేక ప్యాకేజీని వినియోగించుకోవాలి

బి.రాజు, కరీంనగర్ రీజినల్ మేనేజర్



ఆలయాల దర్శనానికి ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. ప్రయాణికులు, భక్తులు అవకాశా న్ని వినియోగించుకోవాలి. సురక్షితమైన ప్రయాణం, తక్కువ ఖర్చుతో తమ ఇష్టదైవాలను దర్శించుకునే అవకాశం ఆర్టీసీ కల్పిస్తోంది.. ఈ ప్యాకేజీ కోసం ఆయా డిపో మేనేజర్లను సంప్రదించాలి. ముందస్తు రిజర్వేషన్ కోసం ఆర్టీసీ వెబ్‌సైట్‌ను సందర్శించాలి. ప్రయా ణికుల డిమాండ్‌ను బట్టి ఆలయాల ప్రత్యేక బస్సులను రోజు వారీగా నడిపిస్తాం.

రీజియన్ వ్యాప్తంగా వివిధ డిపోల నుంచి బయల్దేరే బస్సుల వివరాలు

డిపో	పుణ్యక్షేత్రాలు	సమయం	చార్జీలు
గోదావరిఖని	గోదావరిఖని-కొలనుపాక -యాదగిరిగుట్ట-స్వర్ణగిరి -గోదావరిఖని	ఉదయం 5 గంటలు	పెద్దలకు 1070 పిల్లలకు 870
హుస్నాబాద్	హుస్నాబాద్-ఏడుపాయల -హుస్నాబాద్	ఉదయం 6 గంటలు	పెద్దలకు 720
హుజూరాబాద్	హుజూరాబాద్-యాదగిరిగుట్ట-స్వర్ణగిరి -భద్రకాళీ ఆలయం-హుజూరాబాద్	ఉదయం 5 గంటలు	పెద్దలకు 700 పిల్లలకు 400
కరీంనగర్-1	కరీంనగర్- చిలుకూరు బాలాజీ -అనంతపద్మనాభస్వామి, అనంతగిరి హిల్స్ -ఏడుపాయలు-కరీంనగర్	ఉదయం 4 గంటలు	పెద్దలకు 1430 పిల్లలకు 900
కరీంనగర్ 2	కరీంనగర్-జరసంగం-రేజింతల్-బీదర్-కరీంనగర్ (రెండు సూపర్ లగ్జరీ బస్సులు)	ఉదయం 4.30 గంటలు	పెద్దలకు 1440 పిల్లలకు 780
మంథని	మంథని-యాదగిరిగుట్ట-స్వర్ణగిరి - వెయ్యి స్తంభాలగుడి-భద్రకాళి టెంపుల్	ఉదయం 4.30 గంటలు	పెద్దలకు 1130 పిల్లలకు 650
జగిత్యాల	జగిత్యాల-కొండగట్టు-వేములవాడ -కొమురవెల్లి-స్వర్ణగిరి -యాదగిరిగుట్ట-జగిత్యాల	ఉదయం 5 గంటలు	పెద్దలకు 880 పిల్లలకు 450
మెట్‌పల్లి	మెట్‌పల్లి-యాదగిరిగుట్ట-స్వర్ణగిరి-మెట్‌పల్లి (రెండు సూపర్ లగ్జరీ బస్సులు)	ఉదయం 4 గంటలు	పెద్దలకు 1030 పిల్లలకు 780
కోరుట్ల	కోరుట్ల-యాదగిరిగుట్ట-స్వర్ణగిరి-కోరుట్ల (రెండు సూపర్ లగ్జరీ బస్సులు)	రాత్రి 9 గంటలు	పెద్దలకు 930 పిల్లలకు 540
సిరిసిల్ల	సిరిసిల్ల-యాదగిరిగుట్ట-స్వర్ణగిరి -కొమురవెల్లి-కొండపోచమ్మ -ఖాసింపేట-సిరిసిల్ల (రెండు సూపర్ లగ్జరీ బస్సులు)	ఉదయం 4గంటలు రాత్రి 9 గంటలు	పెద్దలకు 670 పిల్లలకు 350
వేములవాడ	వేములవాడ- ఖాసింపేట-వరంగల్-స్వర్ణగిరి -యాదగిరిగుట్ట-వేములవాడ	ఉదయం 5 గంటలు	పెద్దలకు 950 పిల్లలకు 600

బీపీఈ సెమిస్టర్ ఫీజు షెడ్యూల్ విడుదల

గణేశ్‌నగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): శాతవాహనవిశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ విభాగంలో బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(బీపీఈ)లో రెండో, నాలుగో సెమిస్టర్ పరీక్షలఫీజు షెడ్యూల్‌ను గురువారం విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి సురేష్ కుమార్ విడుదల చేశారు. పరీక్షలు జులై 2025లో జరుగుతాయని తెలిపారు. అపరాధ రుసుము లేకుండా 03-07-2025 వరకు, 300రూపాయల అపరాధ రుసుముతో 07-07-2025 వరకు ఆయాకళాశాలలో ఆన్‌లైన్ పద్ధతిలో చెల్లించాలని పేర్కొన్నారు. బీఫార్మసీ ఏడో సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలు 07-07-2025 నుంచి 10-07-2025 వరకు నిర్వహించేందుకు ప్రణాళిక విడుదల చేశారు.

నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలి

● బీజేపీ సీనియర్ నాయకుడు ప్రతాప రామకృష్ణ డిమాండ్



వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ పనులను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

వేములవాడ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ప్రధానరహదారి విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలని బీజేపీ సీనియర్ నాయకుడు ప్రతాప రామకృష్ణ డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలోని ప్రధాన రహదారిలో రోడ్ల విస్తరణలో భాగంగా కొనసాగుతున్న ఇళ్ల కూల్చివేత, శిథిలాల తొలగింపు పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ కూల్చివేతల సందర్భంగా 200మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటుచేసి నిర్వాసితులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరించడాన్ని మాత్రమే ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రధాన రహదారిలో ఏళ్ల తరబడి వ్యాపారం చేసుకుని జీవనోపాధి పొందుతున్న వారికి నామమాత్రంగా పరిహారంగా అందజేసి చేతులు దులుపుకోవడం దురదృష్టకరమన్నారు. కూల్చివేసినంత వేగంగా అభివృద్ధి పనులు చేపడతారా, ఎంతకాలంలో వాటిని పూర్తిచేస్తారు అని ప్రశ్నించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, పిన్నింటి హనుమాన్లు, రాహుల్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ధర్మపురి ఆలయ హుండీ ఆదాయం రూ. 71,53,190



హుండీ డబ్బులను లెక్కిస్తున్న సిబ్బంది

ధర్మపురి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం హుండీ లెక్కింపు గురువారం నిర్వహించగా రూ.71,53,190 ఆదాయం లభించింది. గత మార్చి 21 నుంచి జూన్ 26 వరకుగల 98రోజులకు సంబంధించిన హుండీలు తెరచి లెక్కింపు నిర్వహించారు. అలాగే 68 గ్రాముల మిశ్రమ బంగారం, 7 కిలోల 400గ్రాముల మిశ్రమవెండి, 32 విదేశీ నోట్లు లభించాయి. గతంలో 98రోజులలో ఇంత ఆదాయం రాలేదని ఆలయఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ కరీంనగర్ సహాయ కమిషనర్ ఎన్ సుప్రియ, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న డీడీఎన్ ఆలయాల ఎంపిక ప్రక్రియ

కరీంనగర్ కల్చరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడిజిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో అర్హతఉన్న ఆలయాలకు ధూపదీప నైవేద్యపథకం వర్తింపజేసేందుకు దేవాదాయ ధర్మాదాయశాఖ మే1న నోటిఫికేషన్ జారీచేసింది. 320వరకు దరఖాస్తులు అందాయి. వాటిని ఉమ్మడిజిల్లా దేవాదాయ శాఖ సహాయకమిషనర్‌తోపాటు కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల జిల్లాలకు చెందిన ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్‌లు, ఇద్దరు సీనియర్‌ఈవోలు, రెగ్యులర్ అర్చకుల నుంచి ఒకరు, డీడీఎన్ అర్చకుల నుంచి ఇద్దరుకమిటీగా ఏర్పడి ఆలయాలను ఎంపికచేస్తున్నారు. నాలుగు జిల్లాల ఆలయాల జాబితాలపై నలుగురు అడిషనల్ కలెక్టర్లతో సంతకం చేయించి, ఆమోదం పొందిన అనంతరం జాబితాను రాష్ట్ర కమిషనర్ కార్యాలయానికి పంపనున్నారు.

● ఎంపిక విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం..

- నాయిని సుప్రియ, సహాయ కమిషనర్, ఉమ్మడి జిల్లా



ఆలయాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఈనెల30 వరకు మొత్తం ఆలయాల పరిశీలన పూర్తయ్యే అవకాశం ఉంది.

అంజన్న దర్శనానికి దివ్యాంగుల పాట్లు

● విరిగిన వీల్‌చైర్లు ● పట్టించుకోని అధికారులు



మల్యాల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చే వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొండపైన దేవస్థానం కార్యాలయం సమీపంలో గల చెక్‌పోస్టు వరకే వాహనాల అనుమతి నేపథ్యంలో వృద్ధులు, దివ్యాంగులు స్వామి వారి సన్నిధికి వెళ్లడానికి వీల్ చైర్లు ఏర్పాటు చేశారు. ఇందుకోసం చెక్‌పోస్టు వద్ద నాలుగు వీల్ చైర్లను అందుబాటులో ఉంచారు. ప్రస్తుతం అవి నిరుపయోగంగా మారాయి. వాటి మరమ్మతులు పట్టించుకోకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. చేసేది లేక భక్తులు ఒక దశలో వృద్ధులను ఎత్తుకునే ఆలయం వరకు వెళ్తున్నారు. ప్రస్తుతం ఉన్న వీల్‌చైర్లను మరమ్మతులు చేయకపోవడంతో వృద్ధులు, వికలాంగులకు దర్శనానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీల్ వెళ్తుండగా రావి చెట్టు వద్ద గేట్ మూసి ఉంచడం, తీయడం ప్రహసనంగా మారుతోంది. ఇప్పటికైనా దేవస్థానం అధికారులు వారి దర్శనానికి సులువైన మార్గం ఏర్పాటు చేయాల్సి ఉంది.



మరమ్మతులకు నోచుకోని వీల్‌చైర్లు

దక్షిణాసియా సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

కరీంనగర్ రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): దక్షిణాసియా సాఫ్ట్‌బాల్ గేమ్స్‌కు కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులడిగ్రీ మహిళాకళాశాల విద్యార్థిని ఐ అక్షర ఎంపికైంది. ఈ సందర్భంగా అక్షరను ప్రిన్సిపాల్ మాలతి, వైస్‌ప్రిన్సిపాల్ ఎస్ పద్మ, పీడీ పర్వీనాబేగం, అధ్యాపక బృందం అభినందించింది.



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ టి మాలతి, అధ్యాపక బృందం

మంత్రి గడ్డం వివేక్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు


మంత్రి వివేక్‌ను సన్మానిస్తున్న జగన్

సిరిసిల్ల టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర మంత్రిగా బాధ్యతలను స్వీకరించి మంచిర్యాల్‌కు వచ్చిన గడ్డం వివేక్ వెంకటస్వామిని గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. సిరిసిల్లతో అనుబంధాన్ని మంత్రి గడ్డం వివేక్ వెంటస్వామి ఈ సందర్భంగా గుర్తుచేసినట్లు నాయకులు తెలిపారు. మంత్రిని కలసిన వారిలో మాజీ జడ్పిటీసీ బొలుమల శంకర్, మాజీ కౌన్సిలర్ రాగుల రాములు, మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు ఉన్నారు.

నిరుపేద యువతి వివాహానికి సహాయం

సిరిసిల్ల టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : నిరుపేద కుటుంబానికి చెందిన యువతి ఆయేషా వివాహానికి గురువారం సిరిసిల్ల పట్టణం 36వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు 25 కిలోల బియ్యం అందించి సహాయం చేశాడు. యువతి తల్లిదండ్రులు బాబ పర్వీన్‌లు సహాయం అందించిన మాజీ కౌన్సిలర్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం వెంకటేష్, ఎర్రం మల్లయ్య, ఆడెపు కృష్ణ, గోక లక్ష్మిరాజం, కోడూరి మల్లేశం, గోక సురేష్, గోక భాస్కర్, వొడ్నాల అనిల్, కొండిరాజు పాల్గొన్నారు.

లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలి

ఎల్లారెడ్డిపేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలో వ్యవసాయ విద్యుత్తు లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని సెస్ సేవా సదనంలో 'సెస్' డైరెక్టర్ కృష్ణహరి, అధికారులకు గురువారం రైతులు వినతి పత్రం అందజేశారు. గత కొంత కాలంగా వ్యవసాయానికి విద్యుత్తు లో వోల్టేజ్ సమస్య వల్ల మోటార్లు కాలిపోతున్నాయని పేర్కొన్నారు. నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దాంతో స్పందించిన సెస్ డైరెక్టర్ కృష్ణహరి విద్యుత్తు సమస్య తలెత్తకుండా చూస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రైతులు సత్యనారాయణ, మల్లయ్య, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

చెన్నాడి కుటుంబ సభ్యులకు పరామర్శ

బోయినపల్లి జూన్ 26(ఆంధ్రజ్యోతి): సీనియర్ సర్జన్ చెన్నాడీ రవీందర్‌రావు కుటుంబ సభ్యులను గురువారం నాకాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు డాక్టర్ చెన్నాడి రవీందర్‌రావు వారంరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తంగళ్లపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం బద్దనపల్లి, తంగళ్లపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. రెండు గ్రామాల్లోని లబ్ధిదారులకు రూ.4లక్షల విలువగల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జల్గం ప్రవీణ్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్, మల్లేశం, గుగ్గిళ్ల శ్రీకాంత్‌గౌడ్, మీరాల శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

మహా ధర్నాకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

ఇల్లంతకుంట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని నియోజకవర్గ కేంద్రంలో గురువారం నిర్వహించిన మహా ధర్నాకు మండల బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. జడ్పీమాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు గొట్టిపర్తి పర్శరాం, మీసరగండ్ల అనీల్‌కుమార్, సాదుల్, రాగటి రమేష్, సావనపెల్లి అనీల్‌కుమార్, సలీం, శ్రీనివాస్, ఒరుపుల రాములు, తిరుపతిరెడ్డి, బాలయ్య, ప్రశాంత్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ కుటుంబానికి అండగా ఉంటాం..

తంగళ్లపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మాజీ ఎంపీటీసీ కుంటయ్య కుటుంబానికి అండగా ఉంటామని టెస్కాబ్ చైర్మన్ కొండూరి బాస్కర్‌గౌడ్ అన్నారు. గురువారం తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ కుంటయ్య కుటుంబాన్ని టెస్కాబ్ చైర్మన్ కొండూరి భాస్కర్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బీఆర్ఎస్ నాయకులు బొల్లి రాంమోహన్, మాట్ల మధు, గజభీంకర్ రాజన్న, వలకొండ వేణుగోపాల్‌రావ్, పబ్బతి విజయేందర్‌రెడ్డి తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా కొండూరి రవీందర్‌రావ్ మాట్లడుతూ మంచి నాయకుడిని కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి దేవదాస్, అమర్‌రావ్, ఏసురెడ్డి రాంరెడ్డి, బండి దేవేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

మత్తును వీడితేనే బంగారు భవిష్యత్తు..

ఎల్లారెడ్డిపేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : యువత మత్తును వీడితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సత్యనారాయణ అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రమౌళి, రవిచంద్ర, విష్ణుప్రసాద్, భూమక్క, కవిత, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణకు ప్రతిజ్ఞ

గంభీరావుపేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మాదక ద్రవ్యాల నివారణలో భాగంగా అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో తరపున ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంలో మాదకద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ అంజనేయులు, ఎన్ఎస్ఎస్ పివో ధర్మపురి, టాస్క్ కోఆర్డినేటర్ శ్రావణ్‌కుమార్, అధ్యాపకులు ఆదివిష్ణువు, బిక్షమయ్య, మనోహర్, సుచరన్ శ్రీనివాస్, జగన్నాథం, మహేష్, శైలజ, భార్గవి తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎల్లారెడ్డిపేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : వానాకాలం పంట సాగుకు రైతు భరోసా నగదును ప్రభుత్వం పూర్తిస్థాయిలో విజయవంతం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలో కాంగ్రెస్ నాయకులు, రైతులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గురువారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, రాంరెడ్డి, కృష్ణమూర్తి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాహెబ్, గిరిధర్‌రెడ్డి, రాజేశం, నారాయణరెడ్డి, శ్రీనివాస్, రాజేందర్, వెంకట్‌రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేటలో..

గంభీరావుపేట, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండలం లింగన్నపేటలో పంట పెట్టుబడి సాయంలో భాగంగా గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగి స్వామి, సోషల్ మీడియా ఇన్‌చార్జి గౌరి శంకర్, నాయకులు బంగ్ల రాజుగౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : బ్యాంకింగ్ సేవలను ఇకనుంచి డిజిటల్ బ్యాంకింగ్ ద్వారానే చేసుకునే అవకాశాన్ని రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా కల్పిస్తుందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా అధికారి జయరాజ్ కోరారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని చిన్నబోనాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం విద్యార్థులకు బ్యాంకింగ్ డిజిటల్ పేమెంట్స్, సైబర్ నేరాలపై రిజర్వుబాంక్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

చదువును నిర్లక్ష్యం చేయొద్దు

- కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ నలిమెల భాస్కర్

ముస్తాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువులను నిర్లక్ష్యం చేస్తే జీవితంలో భర్తీ చేయలేనంత నష్టం జరుగుతుందని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, బహుభాషావేత్త నలిమెల భాస్కర్ పేర్కొన్నారు. మండలంలోని ఆవునూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను గురువారం సందర్శించి విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నలిమెల భాస్కర్ మాట్లాడారు. ఆవునూర్ గ్రామ గొప్పతనాన్ని చైతన్యాన్ని వివరించారు. గ్రామంలో జన్మించిన గొప్పగొప్ప కవులు, పండితుల గురించి వివరించి అలా తయారవ్వాలని కోరారు. కరీంనగర్ జిల్లాలో మొట్టమొదటి కథ రాసిన వ్యక్తి ఆవునూరి వేణుగోపాల్‌రావు అని, అలాగే ఏడవ తరగతి పాఠ్యపుస్తకంలో మా ఊరు అనే పదాన్ని రాసింది ఆవునూరి వెంకటశాస్త్రి అని, వీరు ఇదే గ్రామానికి చెందిన వారని గుర్తు చేశారు. కష్టపడితే సాధించనిది అంటూ ఏది ఉండదని, గురువులు, తల్లిదండ్రులు చెప్పిన మాటలను శ్రద్ధగా వినాలని, సమయాన్ని వృథా చేయకుండా చదువుకునే సమయంలో శ్రద్ధగా చదువుకోవాలన్నారు. దేశానికి సంపద నేటి విద్యార్థులేనని, దేశ ఔన్నాత్యాన్ని కాపాడగల శక్తి విద్యార్థుల చేతుల్లో ఉందన్నారు. చదువు ఎలాంటి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్, ఉపాధ్యాయులు శారద, పర్శరాములు, లక్ష్మీనారాయణ, గణేశ్, విశ్వనాథ్, టి. కవిత, కె కవిత, ప్రభాకర్, మనోహర్, పద్మలత, శ్రీలత, అనురాధ, దీప్తి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

పోతుగల్ విద్యార్థులకు నోట్‌బుక్కుల పంపిణీ

మండలంలోని పోతుగల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్‌బుక్కులు, డైరీలు వితరణ చేశారు. భారతీ ఫౌండేషన్ సహకారంతో డైరీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధ కిషన్‌రావు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్


ఉపాధ్యాయుడితో మాట్లాడుతున్న కలెక్టర్

తంగళ్లపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : చదవడంపై విద్యార్థులతో నిత్యం అభ్యాసన చేయించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం తంగళ్లపల్లి మండలం మండెపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు సంబంధించిన అన్ని వివరాల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహిస్తూ, పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. పాఠ్య పుస్తకాలను చదివించి.. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.. అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న తీరును, వంటకాలని పరిశీలించారు. 9వ తరగతి విద్యార్థులకు గణితం, భౌతిక శాస్త్రం బోధించి, ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. అనంతరం కలెక్టర్ మాట్లడుతూ గ్యాస్ సిలిండర్ పైన వంట తయారు చేయాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారుచేయాలని ఆదేశించారు. విద్యార్థులకు చదవడం బాగా ప్రాక్టీస్ చేయించాలని సూచించారు. పాఠశాలలోనే కాకుండా ఇంటి వద్ద కూడా చదవడం ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులతో పేర్కొన్నారు. చదవడం, రాయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మెరుగైన విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

9న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని జిల్లా కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సిరిసిల్ల కార్మిక భవనంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు అధ్యక్షతన జిల్లాలోని వివిధ కార్మిక సంఘాల నాయకులతో దేశ వ్యాప్త సార్వాత్రిక సమ్మె సన్నాహక సమావేశం జరిగింది. ఈసందర్భంగా జిల్లా కార్మిక సంఘాలనాయకుల మాట్లాడారు. పోరాటాలు చేసి సాధించుకొన్న కార్మిక హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చాట్టాలను 4 కోడ్‌లుగా విభజించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు, స్వదేశీ పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా సహజ సంపదలను దోచిపెట్టడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కనీస వేతనాలు, ఎనిమిద గంటల పనివిధానం, సమ్మె హక్కు, సంఘం పెట్టుకునే హక్కులు లేకుండా చేయడంలాంటి ప్రజా, కార్మిక వ్యతిరేక కార్యక్రమాలకు కేంద్రం తెరలేపిందన్నారు. వీటన్నింటిన వ్యతిరేకిస్తూ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ, 2 ఎన్ఎన్ఎంలు, ఆశాలు, ఎన్‌హెచ్ఎం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు, మిడ్డేమీల్స్, స్కాంవెంజర్స్, వస్త్రపరిశ్రమ కార్మికులు, హమాలీలు, భవన నిర్మాణ, బీడీ కార్మికులు, పాల్గొనాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కడారి రాములు, మిడ్డేమీల్స్ కార్మిక సంఘం నాయకుడు మీసం లక్ష్మన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ, అన్నల్‌దాస్ గణేష్, బీఆర్‌టీయూ పట్టణ అధ్యక్షుడు రమేష్, ఏఐఎఫ్‌టీయూ(న్యూ)జిల్లా కార్యవర్గసభ్యుడు దశరథం, టీయూసీ ఐ జిల్లా కార్యదర్శి జిందం ప్రసాద్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాములు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జిల్లా వైద్యాధికారి సమీక్ష


మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత

సిరిసిల్ల టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం జిల్లా అధికారి డాక్టర్ రజిత వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులపై జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా జ్వరాలు, దోమలు పుట్టకుండా అవి కుట్ట కుండా పరిసరాల పరిశుభ్రత, కేంద్ర ఆరోగ్య పథకాలలో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షల ఆరోగ్య శిబిరాల ప్రగతి నివేదిక, డయేరియా నివారణ కార్యక్రమాల రోజువారి నివేదిక, డయేరియా నివారణ రోజువారి నివేదికలపై చర్చించారు. మాతశిశు సంరక్షణ కార్యక్రమాలు సాధారణ ప్రసవాలు, వ్యాధి నిరోధక టీకాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారుల సంపత్‌కుమార్, రామకృష్ణ, అనిత నహీం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

29న ఆత్మీయ సన్మాన మహోత్సవం

సిరిసిల్ల టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఉమ్మడి జిల్లా మాదిగల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆత్మీయ సన్మాన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మాదిగ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మదిగల ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులకు ఈనెల 29 కరీంనగర్ అల్గునూర్‌లో మాదిగ ఆత్మీయ సన్మానం ఉంటుందన్నారు. అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్, మాదిగ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు చిలుక దేవశంకర్, కన్నం రమేష్, జేరిపోతుల సంజీవ్, కమ్మరి మల్లేశం, సుంకపాక నాంపల్లి, కర్రోల్ల రాజలింగం, జేరిపోతుల మహేందర్, రోమాల లక్ష్మీనారాయణ, పోరునంది జలపతి రావు, కొమ్ము రమేష్, ఆకునూరి బాలరాజు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ ఉద్యమ ప్రస్థానాన్ని వివరించాలి

సిరిసిల్ల టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ఆవిర్భావ వేడుకలలో వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఉద్యమ ప్రస్థానం, సాధించిన ఫలితాలను ప్రజలకు వెల్లడించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడారు. జూలై7 ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని గ్రామగ్రామాన ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరిస్తూ ఇంటింటికి ఎమ్మార్పీఎస్ ఉద్యమాలతో దక్కిన ఫలితాలను వెల్లడించాలన్నారు. పేదలకు ఆరోగ్యశ్రీ, తెల్ల రేషన్ కార్డులు, వృద్ధులకు, వితంతులకు, వికలాంగులకు పెన్షన్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం, మహిళలపై అత్యాచారాలను అరికట్టే ఫాస్ట్ ట్రాక్ కోర్టు వంటివి మంద కృష్ణమాదిగ ఉద్యమాల ద్వారానే సాధించుకున్నామని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి గ్రామంలో అన్ని కుల సంఘాలను అన్ని రాజకీయా నాయకులు, మహిళా సంఘాలను కలుపుకొని పండుగ వాతవరణంలో జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఆవునూరి ప్రభాకర్, ఖానాపురం లక్ష్మన్, ఎలగందుల బిక్షపతి, గుండ్రెడ్డి రాజు, ఆవునూరి లచ్చన్న, మంగళి చంద్రమౌళి, కొమ్ము రాజశేఖర్, బడుగు లింగయ్య, సావనపెల్లి బాలయ్య, మంద రాజు, ఉపేందర్, జింక శ్రీనివాస్, తర్రె శంకర్, భగవంతు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి


స్టోర్‌రూంలో సరుకులను పరిశీలిస్తున్న అధికారులు

వీర్నపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : కస్తూరిబా బాలికల విద్యాలయంలో చదివే విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని కేజీబీవి జీసీడీవో పద్మజ అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని స్థానిక ఎమ్మార్వో ముక్తార్ పాషా, మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్‌లో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజన రికార్డులను, స్టోర్ రూంలోని సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, స్నాక్స్ అందించాలన్నారు. పాఠశాలలో పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అధికారులు భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు. వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శివ, సీఆర్పీ మహేందర్ ఉన్నారు.

ఆశావహుల్లో సందిగ్ధం

(5వ పేజీ తరువాయి)

నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇందులో సిరిసిల్ల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉండడంతో స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యం పెరగనుంది. వేములవాడ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్‌గా ఉన్నారు. దీంతో రెండు నియోజకవర్గాల్లో స్థానిక ఎన్నికలు పోటాపోటీగానే ఉంటాయని భావిస్తున్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కూడా ఉండడంతో ఎక్కువ స్థానిక సీట్లు గెలుచుకోవాలని ఆరాటపడుతున్నారు. రెండు నియోజకవర్గాల్లో విభిన్నమైన పరిస్థితులు ఉండడంతో ఫలితాలు ఎలా రాబోతాయనే ఆసక్తి గ్రామీణ ఓటర్లలో నెలకొంది.

విద్యాసంస్థల్లో ఫీజుల వివరాల బోర్డులు ఏర్పాటు చేయాలి

- బీఆర్ఎస్ విద్యార్థి విభాగం డిమాండ్

వేములవాడ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులకు సంబంధించిన వివరాలపై తరగతుల వారీగా బోర్డులు ఏర్పాటు చేయాలని వేములవాడ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు అనిల్ కోరారు. ఈమేరకు వేములవాడ మండల విద్యాధికారి బన్నాజీకి గురువారం వినతిపత్రం అందజేశారు. పుస్తకాలు, పరీక్షల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులు వసూలుచేస్తూ దోచుకుంటున్నాయని ఆరోపించారు. కనీస మౌలిక వసతులు లేకపోగా అనుమతిలేని పాఠశాలలు పుట్టగొడుగుల పుట్టుకొచ్చాయని ఆరోపించారు. ప్రతి పాఠశాలలో బోధించే ఉపాధ్యాయుల విద్యా అర్హతలు, ఫీజుల బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల దిలీప్, పర్వేజ్, శివ, సాయి, కుమార్, సహిద్‌ల పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

సిరిసిల్ల రూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): విద్యరంగంలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంతో పాటు విద్యను విధ్వంసం చేసే విధానాన్ని ఉపాధ్యాయులు ప్రతిఘటించాలని టీపీటీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దుమాల రాంనాథ్‌రెడ్డి, విక్కుర్తి అంజయ్యలు కోరారు. సిరిసిల్లలో గురువారం టీపీటీఎఫ్ జిల్లా కమిటీ అధ్వర్యంలో ఈనెల 27న హైదరాబాద్‌లోని ఇందిర పార్క్ వద్ద జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను విధ్వంసం చేసే విధానాలను ప్రతిఘటిస్తూ, విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలంటూ చేపట్టిన ఈ ధర్నాకు ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో విద్యరంగానికి పదిశాతం, రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులను విద్యాశాఖకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దబ్బెడ హనుమండ్లు, మందాడి శ్రీనివాస్‌రెడ్డి, నూగురి దేవేందర్, జిల్లా కార్యదర్శులు పార్వతి తిరుపతి, మైలారం తిరుపతి, ఎడ్ల కృష్ణచైతన్య, సిరిసిల్ల అధ్యక్షుడు జగిత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

ముస్తాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఆషాఢ మాసం ప్రారంభ సందర్భంగా శాఖాంబరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోరింటాకు ఉత్సావాలను నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కూర సంతోష్, ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

వీర్నపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో అబ్దుల్ వాజీద్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ఉపాధిహామీ, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి పనులు, వనమహోత్సవ కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తితే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో ఏపీవో శ్రీహరి, ఏపీఎం నర్సయ్య, సీసీలు శ్యామల, రాధ, ఇన్‌చార్జి టీఏలు అనిత, గంగాధర్ పాల్గొన్నారు.

పాఠశాల పాఠ్యపుస్తకాల గది సీజ్

సిరిసిల్ల టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సిరిసిల్ల పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం యూనిఫాం, టైబెల్టులు, ప్రత్యేకంగా ముద్రించిన పాఠ్యపుస్తకాలను గురువారం విక్రయిస్తుండగా పట్టుకోగా విద్యాశాఖ అధికారుల గదిని సీజ్ చేశారు. విద్యానగర్‌లోని ఓ గదిలో యూనిఫాం, టైబెల్టులు, పాఠశాల ప్రత్యేకంగా ముద్రించిన పాఠ్య పుస్తకాలను నిల్వచేసి విద్యార్థులకు విక్రయిస్తుండగా ఏఐఎస్ఎఫ్ నాయకులు పట్టుకున్నారు. జిల్లా, మండల విద్యాధికారులకు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది సంఘటన స్థలంకు చేరుకొని పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న గదిని సీజ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్, ప్రధాన కార్యదర్శి మంద అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వారానికి రెండుసార్లు ఇసుక రవాణాకు అనుమతివ్వాలి

- కలెక్టర్‌కు బీజేపీ నాయకుల వినతి


కలెక్టర్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

సిరిసిల్ల కలెక్టరేట్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల పట్టణంలో స్థానిక అవసరాలకు మానేరు వాగు నుంచి వారానికి రెండుసార్లు ఇసుకకు అనుమతులు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ కోరారు. కలెక్టరేట్‌లో గురువారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను బీజేపీ నాయకులు కలిసి సన్మానించి ఇసుకకు అనుమతులు ఇవ్వాలంటూ వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మానేరు వాగు నుంచి ఇసుక రవాణాను నిలిపివేయడంతో ట్రాక్టర్ యాజమానులు ఇష్టానుసారంగా ట్రిప్పునకు రూ.4వేల నుంచి రూ.5వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. ఇళ్లను నిర్మించుకునే వారందరు ఇసుక రవాణా లేకపోవడంతో అధిక ధరలను చెల్లించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇళ్ల నిర్మాణాలకు వారానికి రెండుసార్లు ఇసుక తీసుకునేందుకు అనుమతులు ఇవ్వడంతో పాటు రేట్‌లను నిర్ణయించాలని కోరారు. కొండ నరేష్, వడ్నాల శేఖర్, మేర్గు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో భారీగా ఎస్‌ఐల బదిలీలు

సిరిసిల్ల క్రైం, జూన్ 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలో భారీగా ఎస్‌ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ మహేశ్ బి. గీతే గురువారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. ఈ బదిలీల్లో భాగంగా ఇటీవల ప్రొబేషన్ పూర్తయిన అయిదుగురు ఎస్‌ఐలు, ప్రమోషన్ లభించిన ముగ్గురుతో పాటు 18మందికి స్థానచలనం కల్పిస్తూ పోస్టింగ్ ఇచ్చారు. నెరెళ్ల రమాకాంత్‌ను ఎల్లారెడ్డిపేట నుంచి గంభీరావుపేట, ఎస్. ప్రేమానందంను గంభీరావుపేట నుంచి డిసిఆర్‌బి, సిరిసిల్లకు, ఎల్లయ్యగౌడ్‌ను వీర్నపల్లి నుంచి వేములవాడ టౌన్‌కు, పి. శ్రీనివాసరావును సిరిసిల్ల టౌన్ నుంచి ఇల్లంతకుంటకు, బి. రామ్మోహన్‌ను తంగళ్లపల్లి నుంచి వేములవాడ టౌన్‌కు, సిహెచ్ వెంకట్రాజంను వేములవాడ టౌన్, ఎస్‌బి, వేములవాడకు, ప్రొబేషనరీ ఎస్‌ఐ వేముల లక్ష్మన్‌ను వీర్నపల్లికి, ప్రొబేషనరీ ఎస్‌ఐ కొత్త వినీతారెడ్డిని సిరిసిల్ల టౌన్‌కు, ప్రొబేషనరీ ఎస్‌ఐ పి. అనిల్ కుమార్‌ను వేములవాడ టౌన్‌కు, ప్రొబేషనరీ ఎస్‌ఐ బి. శ్రీనివాస్‌ను రుద్రంగికి, ప్రొబేషనరీ ఎస్‌ఐ కె. రాహుల్‌రెడ్డిని ఎల్లారెడ్డిపేటకు, ఇ. శంకర్‌నాయక్‌ను సిరిసిల్ల టౌన్ నుంచి ఎస్‌బి, సిరిసిల్లకు, ఎం. మోతీరాంను రుద్రంగి నుంచి ఎల్లారెడ్డిపేటకు, జి. లక్‌పతిని వేములవాడ టౌన్ నుంచి ఎస్‌బి సిరిసిల్లకు, పి. గణేశ్‌ను వేములవాడ టౌన్ నుంచి సీసీఎస్, సిరిసిల్లకు, కె. సుబ్రమణ్యాచారీని ఎస్‌బి, సిరిసిల్ల నుంచి గంభీరావుపేటకు, సాదు లింబాద్రిని, వేములవాడ టౌన్ డిసిఆర్‌బి, సిరిసిల్లకు, ఉపేంద్రచారిని ఎస్‌బి, సిరిసిల్ల నుంచి తంగళ్లపల్లికి పోస్టింగ్ ఇచ్చారు. అయితే ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌లకు ఇద్దరి చొప్పున ఎస్‌ఐలకు పోస్టింగ్ ఇవ్వడం మొదటిసారి. వేములవాడ టౌన్‌కు ముగ్గురు ఎస్‌ఐలు, సిరిసిల్ల టౌన్‌కు ఒకరికి పోస్టింగ్ లభించింది.